| | | |
|---|---|---|
| | **MARKING SCHEME 2023-24** | |
| | **CLASS X (089) - TELUGU TELANGANA** | |
| | **10 వ తరగతి - ద్వితీయ భాష -తెలుగు తెలంగాణ- ప్రశ్న పత్రము - మూల్యాంకన దర్శిని**<br>**విభాగము - ఎ - 8 మార్కులు**<br>**విభాగము - బి - 8 మార్కులు**<br>**విభాగము – సి - 34 మార్కులు**<br>**విభాగము - డి - 30 మార్కులు** | |
| | **సూచనలు**<br>**ప్రశ్న పత్రం లో 4 విభాగాలున్నాయి.**<br>**ఇందులో 18 ప్రశ్నలున్నాయి.**<br>**విభాగం A లో 1 నుండి 1 వరకు మొత్తం 1 ప్రశ్న ఉన్నది.**<br>**విభాగం B లో 2 నుండి 3 వరకు మొత్తం 2 ప్రశ్నలున్నాయి.**<br>**విభాగం C లో 4 నుండి 12 వరకు మొత్తం 9 ప్రశ్నలున్నాయి:**<br>**విభాగం D లో 13 నుండి 18 వరకు మొత్తం 6 ప్రశ్నలు** | |
| | **సూచనలు** | |
| **1.** | **ఈ ప్రశ్నపత్రంలో ఎ బి సి మరియు డి విభాగాల ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.** | |
| **2** | **ఎ విభాగంలో ఒక ప్రశ్న అంతర్గత ప్రశ్నలతో ఉంది. ఒక దానికి జవాబు రాయాలి.** | |
| **3.** | **బి - విభాగంలో రెండు ప్రశ్నలు ఉన్నాయి. రెండవ ప్రశ్న లేఖ .ఇది తప్పనిసరిగా రాయాలి.**<br>**మూడవ ప్రశ్న అంతర్గత ఎంపికతో రెండు ప్రశ్నలను (దినచర్య, వార్తానివేదిక) కలిగి ఉంది. ఒక దానికి జవాబు రాయాలి.** | |
| **4.** | **సి - విభాగంలో 9 ప్రశ్నలు ఉన్నాయి. (4 నుండి 12 వరకు) మొత్తం తొమ్మిది ప్రశ్నలకు జవాబులు రాయాలి.** | |
| **5.** | **డి - విభాగంలో అంతర్గత ఎంపికతో ఆరుప్రశ్నలు ఉన్నాయి.13 నుండి 18 వరకు ఆరు ప్రశ్నలకు జవాబులు రాయాలి.** | |

| | | |
|---|---|---|
| 6 | అక్షర దోషాలు, భావ దోషాలు, వాక్య నిర్మాణం వంటివి దృష్టిలో ఉంచుకొని మూల్యాంకనం చేయాలి. | |
| 7 | ప్రతి ప్రశ్న వద్ద సూచనలు ఇవ్వబడ్డాయి. వాటిని తప్పక అనుసరించాలి. | |
| 8 | అక్షర దోషాలకు, వాక్య దోషాలకు, భావ దోషాలకు మార్కులు తీయవలెను. | |
| 9 | పైన పేర్కొన్న ఎనిమిదవ సూచన ప్రధానంగా ప్రశ్న జవాబులు, రచనా ప్రక్రియలలో మాత్రమే పాటించవలెను. | |
| 10 | ప్రతిపదార్థము లో అన్వయం  ప్రకారము అన్ని పదాలకు సరైన అర్థాలు రాస్తేనే పూర్తి మార్కులు ఇవ్వాలి. | |
| 11 | సంక్షిప్త జవాబుల విషయంలో ఈ దోషాలు మొత్తంగా అరమార్కుకు మించి తీయరాదు. | |
| 12 | వ్యాస రూప సమాధాన ప్రశ్నలలో దోషాలకు మొత్తంగా ఒక మార్కు మించి తీయరాదు. | |
| 13 | 1 నుండి 12 వరకు గల ప్రశ్నలలో విద్యార్థులు ఆప్షన్ సరిగా రాసి, దానికి సంబంధించిన సమాధానానికి బదులుగా వేరొక సమాధానం రాసినా, లేదా సమాధానము సరిగా రాసి,  ఆప్షన్ మరొకటి రాసినా సరియైన దానిని పరిగణనలోనికి తీసుకొనవలెను. ఉదాహరణకు 1 A (i)  కృష్ణా తీరంలో ఉన్న క్షేత్రం ఏది?<br>ఈ ప్రశ్నకు సరైన సమాధానం (A ) అమరావతి విద్యార్థులు A రాసి ,వేరొక సమాధానం రాసినా లేదా  అమరావతి రాసి B, C, D లలో ఏది రాసినా మార్కులు ఇవ్వవచ్చు. | |
| 14 | విభాగం ' సి 'లో 4 ,5, 6 ,7 ప్రశ్నలకు ఏవైనా నాలుగింటికి /నాలుగు ప్రశ్నలకు సమాధానాలు రాయమని ఉన్నప్పటికీ 'ఐదవ ప్రశ్న 'ఇవ్వనందున నాలుగు ప్రశ్నలు తప్పనిసరిగా రాయవలెను. | |
| 15 | 11వ ప్రశ్నలో ఒక ప్రక్రియను గుర్తించి, జవాబు రాయమన్నప్పటికీ 2×1 =2 అని మార్కులు ఇవ్వబడటంతో , మరియు TELUGU  TELANGANA  (089) మూల్యాంకన కరదీపికలో రెండింటికి సమాధానాలు  రాయమని ఉండడంతో, తప్పనిసరిగా రెండింటికి సమాధానాలు రాయాలి. | |

| | | |
|---|---|---|
| 16 | ప్రశ్నపత్రంలో చోటు చేసుకున్న అక్షర దోషాలను విద్యార్థులు అదేవిధంగా రాసినట్లయితే వాటిని పరిగణనలోనికి తీసుకోకుండా పూర్తి మార్కులు ఇవ్వవచ్చు. ఉదాహరణకు ప్రతిపదార్థంలో వాస్పతి కి సరియైన పదము వాచస్పతి. విద్యార్థులు స్వతంత్ర భావ ప్రకటనతో సమాధానాలు రాసినట్లయితే పూర్తి మార్కులు ఇవ్వవచ్చు. | |
| | విభాగము- 'ఏ ' | |
| 1. (A) | కింది గద్యాంశాన్ని చదివి,ఇచ్చిన ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. | 4 × 2 = 8 |
| ( i) | కృష్ణా తీరంలో ఉన్న క్షేత్రము ఏది ? | |
| జవాబు | ( A ) అమరావతి | |
| ( ii ) | హంపి దేనికి ప్రసిద్ధి చెందింది ? | |
| జవాబు | ( B ) శిల్పాలకు | |
| ( iii ) | కైలాస దేవాలయం ఉన్న చోటు ఏది ? | |
| జవాబు | ( C ) ఎల్లోరా | |
| ( iv ) | కాకతీయుల శిల్ప కళకు తార్కాణం ? | |
| జవాబు | ( C ) వేయిస్తంభముల గుడి | |
| | లేదా( OR) | |
| 1.(B) (i) | కవి జనాశ్రయము అనే ఛంధోగ్రంధము రాసిన కవి ఎవరు ? | |
| జవాబు | ( C ) రేచన | |
| ( ii ) | అన్నమయ్య ఎన్ని కీర్తనలు రాశారు ? | |
| జవాబు | ( C ) ముప్పై రెండు వేల కీర్తనలు | |
| ( iii ) | గుణాడ్యుడు రాసిన గ్రంథము ఏది ? | |
| జవాబు | ( A ) బృహత్కథ | |
| ( iv ) | సాహిత్యమనగా అర్థం | |
| జవాబు | ( D ) మేలును చేకూర్చేది | |
| | | |
| | | |
| | | |

| | | |
|---|---|---|
| | <u>విభాగము – ‘ బి ‘</u> | |
| <u>2</u> | **లేఖ: వ్యక్తిగత లేఖ** | |
| | **లేఖన చిహ్నాలు -- రెండు మార్కులు**<br>**విషయ వ్యక్తీకరణ- రెండు మార్కులు** | **1 x 4 = 4** |
| | **లేఖన చిహ్నాలు:**<br>**తేదీ ,స్థలము రాసినందుకు- 1/2**<br>**సంబోధన వాక్యం రాసినందుకు : 1/2**<br>**చేవ్రాలు రాసినందుకు (రాసినవారి చిరునామా)- 1/2**<br>**చేరవలసిన వారి చిరునామా రాసినందుకు : 1/2**<br>**విషయ వివరణ : 2** | |
| | **9-9-2024,**<br>**మడికొండ/.హన్మకొండ**<br>**.**<br>**ప్రియమైన మిత్రుడు సుశీల కుమార్ కు,**<br>**నీ మిత్రుడు అభిలాష్ రాయునది. నువ్వు ఎలా ఉన్నావు ?నేను బాగున్నాను. నేను పరీక్షలకు బాగా చదువుకుంటున్నాను. నువ్వు ఎలా చదువుతున్నావు ?ఈ లేఖలో నేను మా పాఠశాలలో జరిగిన తెలంగాణ భాషాదినోత్సవ వేడుకలను గురించి వివరిస్తూ రాస్తున్నాను .**<br>**సెప్టెంబర్ 9వ తేదీన కాళోజి జయంతిని పురస్కరించుకొని మా పాఠశాలలో తెలంగాణ భాషాదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నాము. మా ప్రధానోపాధ్యాయులు దీప ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు తెలుగు భాషా వైభవాన్ని తెలిపే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు . ముఖ్యఅతిథిగా విచ్చేసిన విద్యాశాఖాధికారి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తెలుగు భాష చాలా ప్రాచీనమైనదని,మహనీయులచే వేనోళ్ళ పొగడబడిన భాషని తెలిపారు. తెలుగు భాషను పరిరక్షించుకోవడంలో ప్రతి వారు భాగస్వాములు కావాలని ఉద్బోధించారు. తదనంతరం భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు** | |

| | | |
|---|---|---|
| | బహుమతులు అందజేశారు.నాకు వక్తృత్వ పోటీలో ప్రథమ బహుమతి వచ్చింది.<br>ఈ ఉత్తరం అందిన వెంటనే మీ పాఠశాలలో జరుపుకున్న తెలుగు భాషా దినోత్సవ వేడుకలను తెలుపుతూ జాబు రాయి. మీ అమ్మానాన్నలకు నా నమస్కారాలు తెలియజేయి<br>ఇట్లు<br>నీ స్నేహితుడు,<br>అభిలాష్ ,<br>పదవ తరగతి,<br>మడికొండ.<br><br>చిరునామా:<br>సుశీల్ కుమార్,<br>పదవ తరగతి,<br>చైతన్య పాఠశాల,<br>సత్యనారాయణపురం,<br>విజయవాడ. | |
| | | |
| 3. | ఈ కింద ప్రక్రియలలో ఒక దానికి (1) 100 పదాలలో జవాబు రాయండి. | 1 X 4 = 4 |
| ( i ) | దినచర్య | |
| | తేది రాసినందుకు: 1/2 | |
| | సమయం రాసినందుకు : 1/2 | |
| | విషయ వివరణ, భాష, విరామ చిహ్నాలు ,వాక్యాల అమరిక అంశానికి తగిన భావ ప్రకటన: 3 | |
| | 5-9-2023,<br>సమయం: రాత్రి -- గంటలు | |

| | | | |
|---|---|---|---|
| | ఈరోజు నాకు చాలా సంతోషంగా ఉంది. నా జీవితంలో మరిచిపోలేని మధురమైన రోజు. సెప్టెంబర్ 5 న గురుపూజోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో నాకు ప్రథమ బహుమతి వచ్చిందని మా ప్రధానోపాధ్యాయులు గారు ప్రకటించగానే నా ఆనందం అవధులు దాటింది. ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అందరూ నన్ను ఎంతగానో అభినందించారు. అందరూ అలా అభినందిస్తుంటే నాకు చాలా ఆనందంగా, గర్వంగా అనిపించింది. నిజానికి దీనికి కారణం మా అమ్మానాన్నలు, మా గురువుగారు ఇచ్చిన ప్రోత్సాహం. ఈ విషయం అమ్మానాన్నలకి చెప్పగానే ఎంత గానో పొంగిపోయారు.ఈ సంఘటన నాలో ఎంతో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. ఇలాంటి మరెన్నో పోటీలలో పాల్గొని బహుమతులు పొందాలని అనుకుంటున్నాను. ఇదే విషయాన్ని పదేపదే తలుచుకుంటూ సంతోషంతో నిద్రపోయాను.<br>-- కార్తీక్. | |
| | | | |
| | లేదా | |
| 3 (ii ) | వార్తా నివేదిక | |
| | శీర్షిక రాసినందుకు - 1/2 మార్కు | |
| | ఊరు పేరు, తేదీ రాసినందుకు - 1/2 మార్కు | |
| | విషయ వ్యక్తీకరణకు- 3 మార్కులు | |
| | మానవత్వాన్ని చాటిన విద్యార్థులు | |
| | జనవరి 26, హైదరాబాద్ నగరం లో (ఏ నగరం పేరైనా రాయవచ్చు) వివేకవర్ధని పాఠశాలలో ( ఏ పాఠశాల పేరైనా రాయవచ్చు) గణతంత్ర దినోత్సవం సందర్భంగా వికలాంగ పిల్లల సహాయార్థం ఏర్పాటు చేసిన నిధుల సేకరణ కార్యక్రమం జయప్రదంగా నిర్వహించడం జరిగింది. స్థానిక సంగీత విద్వాంసులు, గాయకులు తమ గాన మాధుర్యంతో ప్రేక్షకులను అలరించారు. సందర్భానికి అనుగుణంగా ప్రదర్శించిన పోస్టర్లను స్థానిక కాలనీల ప్రజలు సందర్శించారు.విద్యాశాఖ మంత్రి ఈ కార్యక్రమానికి ముఖ్య | |

| | | |
|---|---|---|
| | అతిథిగా విచ్చేశారు. సేకరించిన రెండు లక్షల చెక్కుని వికలాంగులకు ప్రదానం చేయడం జరిగింది. వారి చేతుల మీదుగా వీల్ చైర్లను బహూకరించడం జరిగింది. కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని,<br>విద్యార్థులను ముఖ్య అతిథి అభినందించారు. విద్యార్థులందరూ ఈ విధంగా సమాజానికి సేవ చేస్తే దేశం అభివృద్ధి పథంలో సాగుతుందని ఉపన్యసించారు. | |
| | సూచనలు<br>ఇచ్చిన ఆధార పదాలను వార్తా నివేదిక రాసేటప్పుడు తప్పక ఉపయోగించాలి.<br>వార్తా నివేదికకు ఇచ్చిన ప్రశ్న లో విషయ స్పష్టత లేనందున విద్యార్థులు ఏ విధంగా అర్థం చేసుకొని ఎలా రాసినా మార్కులు ఇవ్వవచ్చు. | |
| | | |
| | విభాగం-'సి' | |
| | | |
| 4. | సంధులకు చెందిన కింది వానిలో ఏవైనా నాలుగు ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. | 4 X 1 = 4 |
| ( i ) | కింది వానిలో ద్విరుక్త టకార సంధికి ఉదాహరణను గుర్తించండి | |
| జవాబు | ( C ) కట్టెదుట | |
| ( ii ) | పరుషములు అనగా | |
| జవాబు | ( B ) కఠినముగా పలుకబడునవి | |
| ( iii ) | తత్సమములు అనగా | |
| జవాబు | ( C ) సంస్కృత ప్రాకృతములకు సమానమైనవి | |
| ( iv ) | "కర్మధారయమున మువర్ణమునకు పుంపులగు" ఇది ఏ సంధికి చెందిన సూత్రము? | |
| జవాబు | ( D ) పుంప్వాదేశ సంధి | |
| | | |
| | | |

| | | |
|---|---|---|
| 5. | ఛందస్సునకు సంబంధించిన కింది వానిలో ఏవైనా నాలుగు ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి | 4 x 1 = 4 |
| ( i ) | చదువది ఎంతకల్గిన రసజ్ఞత యించుక చాలకున్న నా---- ఈపద్యపాదము ఏ ఛందస్సుకు చెందినది? | |
| జవాబు | ( D ) చంపకమాల | |
| ( ii ) | పైపద్య పాదమునందుగల గణములు | |
| జవాబు | ( B ) న,జ,భ,జ,జ,జ,ర | |
| ( iii ) | ప్రాస అనగా | |
| జవాబు | ( C ) పద్యపాదంలో రెండవ అక్షరం | |
| ( iv ) | మత్తేభ వృత్త పద్య పాదము నందు యతి స్థానం ఎన్నవ అక్షరము | |
| జవాబు | ( D ) పదునాల్గవ అక్షరము | |
| | | |
| 6. | ఈక్రింది సమాసాలకు చెందిన ప్రశ్నలలో ఏవైనా నాలుగింటిని గుర్తించి రాయండి | 4 x 1 = 4 |
| ( i ) | అన్య పదార్థ ప్రాధాన్యత గలది. | |
| జవాబు | ( C ) బహువ్రీహి సమాసం | |
| ( ii ) | "శివ పార్వతులు" దీనికి విగ్రహవాక్యం | |
| జవాబు | ( B ) శివుడునూ, పార్వతి యును | |
| ( iii ) | "కమలదళాయతాక్షి" ఏసమాసానికి ఉదాహరణము | |
| జవాబు | ( C ) బహువ్రీహి సమాసం | |
| ( iv ) | విద్యయే ధనము ఏ సమాసము | |
| జవాబు | ( C ) రూపక సమాసం | |
| | | |
| 7. | ఈక్రింది అలంకారాలలో నాలుగింటికి అడిగిన విధంగా జవాబులు గుర్తించండి | 4 x 1 = 4 |
| ( i ) | క్రమాలంకారానికి గల మరొక పేరేమిటి? | |
| జవాబు | ( B ) యథాసంఖ్యాలంకారం | |
| ( ii ) | అతిశయోక్తి అలంకారానికి ఉదాహరణ. | |
| జవాబు | ( C ) హిమాలయ పర్వత శిఖరాలు చుక్కలను ముద్దాడుచున్నవి. | |

| | | |
|---|---|---|
| ( iii ) | అతిశయోక్తి అలంకార లక్షణం | |
| జవాబు | ( D ) గోరంతలు కొండంతలు చేసి చెప్పుట | |
| ( iv ) | యథాసంఖ్యాలంకారానికి ఉదాహరణ | |
| జవాబు | ( C ) రామలక్ష్మణులకు సీతా ఊర్మిళ లతో వైభవముగా వివాహము జరిగెను. | |
| | | |
| | | |
| 8. | ఈ కింది వానిలో రెండింటికి పర్యాయపదాలు గుర్తించి జవాబు పత్రంలో రాయండి | 2 X 2 = 4 |
| ( i ) | భాస్కరుడు ఆరోగ్యప్రదాత,ఇనుడు లోక భాంధవుడు | |
| జవాబు | ( C ) భాస్కరుడు,ఇనుడు | |
| ( ii ) | వృక్షములు మానవుని రక్షిస్తాయి.తరువులు మనకు వలసిన వనరులను సమకూరుస్తాయి. | |
| జవాబు | ( D ) వృక్షములు, తరువులు | |
| 9 | ఈ క్రింది జాతీయాలలో రెండింటికి అర్థమును గుర్తించి జవాబు పత్రములో రాయండి. | 2 X 2 = 4 |
| ( i ) | నేలవిడిచి సాము చేయు | |
| | ఇచ్చిన జాతీయంలో స్పష్టత లోపించినందున విద్యార్థులు ఏ సమాధానం రాసిన మార్కులు ఇవ్వాలి.(A,B, C, D) | |
| ( ii ) | వెన్నుపోటు | |
| జవాబు | (B ) మోసం చేయడం | |
| | | |
| 10. | ఈక్రింది వానిలో రెండు సామెతలకు అర్థమును గుర్తించి జవాబు పత్రంలో రాయండి.<br>సామెతలకు ఇచ్చిన రెండు ప్రశ్నలకు సంబంధించిన సమాధానాలలో రెండు ఆప్షన్స్ సమీపార్థంలో ఉండడంతో ఏది రాసినా మార్కులు తప్పనిసరిగా ఇవ్వాలి. | 2 X 2 = 4 |

| | | |
|---|---|---|
| ( i ) | "అందరూ అందలమెక్కితే మోసేదెవరు" | |
| జవాబు | (A )కొందరైనా పనిచేసే వారుండాలి అనే అర్థం లో ఇది ప్రయోగిస్తారు.<br>లేదా<br>(D)అందలం ఎక్కడానికి అందరూ ఆశపడతారు అనే అర్థం లో ఇది ప్రయోగిస్తారు. | |
| ( ii ) | "ఆకలి రుచిఎరుగదు,నిద్రసుఖమెరుగదు" | |
| జవాబు | ( A)రుచి ఎరుగని ఆకలి- సుఖమెరుగని నిద్ర అనే అని అర్థంలో<br>లేదా<br>(B) ఆత్రుతగా ఉన్నప్పుడు దేనిని పట్టించుకోం అనే సందర్భం లో | |
| | | |
| 11. | ఈ కింది వానిలో ఒక ప్రక్రియను గుర్తించి జవాబు పత్రంలో రాయండి.<br>సూచన: ఒక ప్రక్రియను గుర్తించి జవాబు పత్రాల్లో రాయండి అని ఉన్నప్పటికీ నిర్దేశింపబడిన మార్కులు 2x1=2 అని ఇవ్వబడడంతో మరియు మాదిరి ప్రశ్న పత్రంలో రెండు ప్రక్రియలకు సమాధానము రాయమని ఇవ్వబడడంతో రెండింటికి సమాధానం రాయవలెను. | 2 X 1 = 2 |
| ( i ) | గోలకొండ పట్టణం పాఠం ఏ ప్రక్రియకు చెందినది ? | |
| జవాబు | ( D ) చారిత్రక వ్యాసం | |
| ( ii ) | భిక్ష పాఠ్యాంశము ఏప్రక్రియకు చెందినది ? | |
| జవాబు | ( A ) కావ్యము | |
| | | |
| 12 (1) | ఈ క్రింది పరిచిత గద్యాంశమును చదివి దిగువనీయబడిన ప్రశ్నలకు సరైన సమాధానములను గుర్తించి రాయండి. | 4 X 1 = 4 |
| ( i ) | సురవరం ప్రతాపరెడ్డిగారు ఏ జిల్లాకు చెందినవారు? | |
| జవాబు | ( A ) మహబూబ్ నగర్ జిల్లా | |
| ( ii ) | సురవరం ప్రతాపరెడ్డిగారి స్వగ్రామం | |
| జవాబు | ( A ) ఇటిక్యాలపాడు | |
| ( iii ) | అలంపూర్ బ్రహ్మేశ్వరాలయాన్ని ఎవరు పునరుద్దరించారు? | |

| | | |
|---|---|---|
| జవాబు | ( D ) గడియారం రామకృష్ణశాస్త్రిగారు | |
| ( iv ) | హైదరాబాదులో ఆంధ్ర సారస్వత పరిషత్ ఏర్పడటానికి ముఖ్యకారకులు | |
| జవాబు | ( D ) గడియారం రామకృష్ణశర్మ | |
| | | |
| | లేదా ( OR ) | |
| 12. (2) | క్రింది పరిచిత పద్యమును చదివి, దిగువనీయబడిన ప్రశ్నలకు సరైన సమాధానములను గుర్తించి రాయండి. | |
| ( i ) | కాశీనగరం అనే బంగారు పీఠమును అధిరోహించినదు ఎవరు? | |
| జవాబు | ( C ) ఆదిమ శక్తి | |
| ( ii ) | చేతితో రమ్మని ఎవరు ఎవరిని పిలిచారు? | |
| జవాబు | ( A ) వ్యాసుడ్ని పార్వతి | |
| ( iii) | ఆమె అలా సంజ్ఞ చేసినప్పుడు ధ్వనించినవేవి? | |
| జవాబు | ( C ) ఆభరణాలు | |
| ( iv ) | హాటకము అనగా అర్థము | |
| జవాబు | ( A ) కనకము | |
| | <u>విభాగం – 'డి'</u> | |
| | | |
| 13 | కింది ప్రశ్నలలో ఏవేని రెండింటికి సంగ్రహముగా సమాధానములు రాయండి.<br>(నాలుగు ఇవ్వబడ్డాయి. రెండు రాయాలి)<br>సూచన : విద్యార్థులు ముఖ్యమైన అంశాలు రెండు రాసినట్లయితే పూర్తి మార్కులు ఇవ్వవచ్చు.<br>విషయ వివరణ. 1 మార్కు<br>భాషా, శైలి 1/2 మార్కు<br>అక్షర దోషాలు 1/2 మార్కు | 2 X 2 = 4 |
| (i) | హాలికునికి కావలసిన వసతి సౌకర్యాలు ఏ విధంగా ఉంటే అతడు తృప్తి చెందుతాడో రాయండి. | |
| జవాబు | హాలికుడు అంటే రైతు. రైతుకు మంచి సారవంతమైన నేల కావాలి. మంచి విత్తనాలు కావాలి. సకాలంలో వర్షాలు కురవాలి. నీటి సౌకర్యం ఉండాలి. | |

| | | |
|---|---|---|
| | సాగు కోసం అధునాతనమైన పరికరాలు, యంత్రాలు కావాలి. మంచి దిగుబడి రావాలి. తాను పండించిన పంటలకు గిట్టుబాటు ధర రావాలి. ఋణ సౌకర్యం  వంటి వసతి సౌకర్యాలు ఉంటేనే రైతు తృప్తి చెందుతాడు. | |
| (ii) | శతక పద్య లక్షణాలను వ్రాయండి. | |
| జవాబు | శతం అంటే వంద. వందకు పైగా  పద్యాలు కలిగిన దానిని శతకం అంటారు. శతకాలలోని పద్యాలను ముక్తకాలు అంటారు.శతక పద్యం దేనికదే స్వతంత్ర భావంతో ఉంటుంది. శతకాల్లో మకుటం సాధారణంగా పద్యపాదం చివర ఉంటుంది. సమాజంలోని పరిస్థితిని తెలుపుతూ మానవులలో నైతిక, ఆధ్యాత్మిక విలువలను పెంపొందిస్తాయి. | |
| (iii) | నగరంలోని మనిషి జీవన విధానాన్ని గురించి వ్రాయండి. | |
| జవాబు | నగరవాసులకు తీరిక ఉండదు. నగరంలో ఉద్యోగాలు చేసేవారు ఉదయమే బయలుదేరి, దూరంగా ఉన్న తమ కార్యాలయాలకు ఉరుకులు పరుగులు పెడుతూ పొద్దున్నే వెళ్లాలి. ట్రాఫిక్ జామ్లు ఉంటాయి కాబట్టి ఆఫీస్ వేళకు చాలా ముందుగానే వారి ఇంటి నుండి బయలుదేరాలి.  తిరిగి ఇండ్లకు వచ్చేటప్పటికి పొద్దుపోతుంది. అలాగే నగరంలో కూలి పనులు చేసి జీవించే వారికి కూడా, వారికి పని దొరికే ప్రాంతానికి రావడానికీ,పోవడానికి ఎంతో సమయం పడుతుంది. అందుచేత వారికి కూడా తీరిక దక్కదు. ఎంత కష్టపడినా నగర జీవికి చిరు సంపాదనతో కోరికలు తీరవు.<br>తిండికీ,బట్టకూ,ప్రయాణాలకూ డబ్బు ఖర్చయిపోతుంది. | |
| | | |
| (iv) | ఆకలితో ఉన్న వ్యాసుడు కాశీ నగరాన్ని ఎందుకు శపించాలనుకున్నాడు? | |
| జవాబు | వ్యాసుడు సమస్త వేదశాస్త్ర విద్యలకు గురువు. వ్యాసునికి పదివేల మంది శిష్యులు.  కాశీ నగరంలో శిష్యులకు ఉచితంగా వేద విద్యలను నేర్పుతూ కాశీ నగరంలో బ్రాహ్మణ గృహాల వద్ద భిక్షాటన చేస్తుండేవాడు. ఒకసారి శివుడు వ్యాసుని పరీక్షించాలని వ్యాసునికీ,శిష్యులకూ కాశీనగరంలో ఎవరు భిక్షపెట్టకుండా మాయ చేశాడు. రెండు రోజులు వరుసగా భిక్ష దొరకక పోవడంతో, మహర్షి అయిన వ్యాసునికి కోపం వచ్చింది. కాశీ నగర వాసులకు | |

| | | |
|---|---|---|
| | మూడు తరాలపాటు విద్య, ధనము, మోక్షము లేకపోవుగాక అని వ్యాసుడు శపించడానికి సిద్ధపడ్డాడు. | |
| | | |
| | | |
| 14 | ఈ క్రింది ప్రశ్నలలో ఏవేని రెండింటికి సంగ్రహంగా జవాబు రాయండి.<br>(3 ఇవ్వబడ్డాయి రెండు రాయాలి. ముఖ్యమైన అంశాలు రెండు ఉంటే పూర్తి మార్కులు ఇవ్వవచ్చు)<br>విషయ వివరణ : 1 మార్కు<br>భాష, శైలి : 1/2 మార్కు<br>అక్షర దోషాలు : 1/2 మార్కు | 2 X 2 = 4 |
| ( i ) | సామల సదాశివ గారి రచనాశైలి ఎటువంటిదో రాయండి | |
| జవాబు | సామల సదాశివగారు సహృదయ విమర్శకుడు. ఈయన రచనల్లో భాష సహజంగా, సుందరంగా, సరళంగా ముచ్చట్ల రూపంలో మనసుకు హత్తుకు పోయేటట్లు ఉంటుంది.ఈయన శైలి ఆకట్టుకునేలా సూటిగా,నిర్దిష్టంగా, సులభంగా అర్థమయ్యే విధంగా పాఠకులను అలరిస్తుంది.<br>చక్కటి తెలంగాణ మాండలికం లోని తీయని తెలుగును గూర్చి చక్కగా వివరించారు.<br>వీరి వచన రచనా శైలి అన్ని ప్రాంతాల వారికి సులభంగా అర్థమవుతుంది.సదాశివ గారు వివిధ భాషలలో మంచి పండితులు. అయినా ఇతర భాషా పదాలతో కల్తీ చేయకుండా, తెలుగు వారందరికీ అర్థమయ్యేలా చక్కని తెలుగులో తమ రచనలు సాగించారు. | |
| ( ii ) | సంపాదకీయాలు పత్రికలలో ఎందుకు రాస్తారు? | |
| జవాబు | సంపాదకీయం పత్రికకు హృదయం లాంటిది. సంపాదకీయాన్ని అనుసరించి ఆ పత్రిక యొక్క గొప్పతనాన్ని అంచనా వేయచ్చని విజ్ఞులు అంటారు. ప్రజలకు మార్గ నిర్దేశం చేసేం దుకు,సమస్యలపై స్పందించేలా నిర్మాణాత్మకంగా ఆలోచింపజేసేందుకు సంపాదకీయం రాస్తారు.తక్షణ సమస్యలపై,తాజా వార్తలపై,సంఘటనలపై చేసే పరిశోధన, ఆలోచనల వ్యాఖ్యానమే సంపాదకీయం.సంపాదకీయంలో ఆసక్తిని కలిగించే ఎత్తుగడ, | |

| | | |
|---|---|---|
| | వివరణ, ముగింపు ఉంటాయి.సంపాదకీయాలు సమాజ చైతన్యానికి తోడ్పడుతాయి.<br>ఒక్క మాటలో చెప్పాలంటే సంపాదకీయాలు అటు ప్రజలకు ఇటు ప్రభుత్వానికి వారధులు అని చెప్పవచ్చు. | |
| ( iii ) | గోల్కొండ పట్టణ రూపకర్త ఎవరు? దానిరూపురేఖలు ఎలా తీర్చిదిద్దినాడు? | |
| జవాబు | గోలకొండ పట్టణ రూపకర్త ఆజంఖాన్. ఈయనే గోలకొండ పట్టణ రూపురేఖలను దిద్దినాడు. ఈయన గోలకొండ పట్టణాన్ని అనేక భాగాలుగా విభజించాడు. ఆ భాగాలను మొహల్లాలు అనేవారు. ఇప్పుడు ఈ మొహల్లాల పేర్లు తెలిపే రికార్డులు లేవు. అందుకే వాటి వివరాలు సరిగా తెలియదు.ఐనా హక్కీకమాన్,దికాబ్ బాగ్, కటోరాహవుజు, మీర్ జుమ్లా మొహల్లా, మాదన్న మొహల్లా అనే పేర్లు కొన్ని తెలుస్తున్నాయి. | |
| | | |
| 15 | కింది ప్రశ్నలలో ఏదేని ఒక ప్రశ్నకు విపులముగా సమాధానము రాయండి.<br>(నాలుగు ముఖ్యమైన అంశాలు ఉంటే పూర్తి మార్కులు ఇవ్వవచ్చు)<br>విషయ వివరణ : 3 మార్కులు<br>భాషా,శైలి : 1/2మార్కు<br>అక్షర దోషాలు: 1/2మార్కు | 1 X 4 = 4 |
| ( i ) | నగర గీతం కవిత ద్వారా అలిశెట్టి ప్రభాకర్ అందించిన సందేశమేమి? | |
| జవాబు | నగరగీతం కవిత ద్వారా అలిశెట్టి ప్రభాకర్ గారు నగరాన్ని వర్ణిస్తూ ' సిటీ అంటే అన్ని బ్యూటీ బిల్డింగులు కావు. అటు భవంతులు, ఇటు పూరిళ్ళు అంటూ నగరాల నిజస్వరూపాన్ని వివరించాడు. పట్టణాల మీద మోజుతో చాలామంది యువతీ యువకులు పల్లెలను వదిలి పట్టణాలకు వస్తుంటారు.అలాంటి వారికి కనువిప్పు కలిగించడమే కవి ఉద్దేశం. నగరాల్లో పేద రైతులు ఇనప్పెట్టెల్లాంటి ఇరుకైన గదుల్లో నివసిస్తుంటారని తెలిపాడు. ఈ మాటల వెనుక పల్లె ప్రజలు ఎంతో విశాలమైన ఇళ్లల్లో సుఖంగా ఉండేవారని,అలాంటి పల్లెలను విడిచి,పట్టణాలకు రావద్దని కవి | |

| | | |
|---|---|---|
| | కోరుకుంటున్నాడు. నగరవాసులు ఇరుగుపొరుగు వారితో సంబంధాలు లేకుండా ఏకాకి గా బతుకుతారని కవి తెలిపాడు. అదే పల్లెలో అయితే అందరితో ఆత్మీయంగా ఉంటారనే విషయాన్ని కవి పరోక్షంగా తెలుపుతున్నాడు. కవి నగరం పద్మవ్యూహం లాంటిదన్నాడు. పద్మవ్యూహంలోకి వెళ్ళిన వారు తిరిగి రాలేరని, అలాగే నగరం కూడా సమస్యల వలయమనీ, తల్లిఒడి లాంటి పల్లెలను వదిలి వెళ్ళొద్దనే సందేశాన్ని కవి అందించారు. | |
| | | |
| (ii) | దానశీలము పాఠ్యభాగం ద్వారా నీవు గ్రహించిన విషయము వివరింపుము. | |
| జవాబు | దాతృత్వం అనగా దానగుణం.దానగుణం ఉన్న వారిని దాతలు అంటారు.దానశీలం అనే పాఠం ద్వారా నేను గ్రహించిన విషయాలు .. శుక్రాచార్యుల వారు బలి చక్రవర్తితో వలదీ దానము గీనము అని చెప్పటంలో శుక్రాచార్యుడు తన శిష్యుడైన బలిచక్రవర్తితో నీ కులాన్నీ , రాజ్యాన్నీ, పరాక్రమాన్నీ నిలుపుకోమని హితోపదేశం చేయటంలో శుక్రాచార్యుడు బలి చక్రవర్తి మేలుగోరి చెప్పాడు. దీనిని బట్టి గురువు ఎప్పుడూ తన శిష్యుడి క్షేమాన్ని కోరుకుంటాడని, తన కంటే శిష్యుడు ఒక మెట్టు పైనే ఉండాలని కోరుకుంటాడని గ్రహించాను.'సిరిమూట కట్టుకొని పోవం జాలిరే ' అని బలి చక్రవర్తి శుక్రచార్యునితో పలికిన సందర్భాన్ని బట్టి ప్రతి వ్యక్తి తాను జీవితంలో ఎంత సంపాదించినప్పటికీ చనిపోయినప్పుడు ఏమి తీసుకెళ్ళలేడు కాబట్టి మనం చేస్తున్న మంచి పనులు మాత్రమే మన పేరుని నిలబడతాయని గ్రహించాను.ఎన్ని కష్టాలకు గురైనా,చివరకు మరణం సంభవించినా ఆడిన మాట తప్ప కూడదని,సత్యంతో బ్రతకాలని,సంపదలకంటే కీర్తిని సంపాదించడమే గొప్పదని మొదలైన విషయాలను గ్రహించాను. | |
| | | |
| 16 | క్రింది ప్రశ్నలలో ఏదేని ఒక దానికి విపులముగా సమాధానము రాయండి.<br>( రెండు ప్రశ్నలు ఇవ్వబడ్డాయి.ఒక ప్రశ్నకు జవాబు రాయాలి.)<br>విషయ వివరణ -3 మార్కులు<br>భాష శైలి - 1/2 మార్కు | 1 x 4 = 4 |

| | | |
|---|---|---|
| | అక్షర దోషాలు- 1/2 మార్కు<br>నాలుగు ముఖ్యమైన అంశాలు ఉంటే పూర్తి మార్పులు ఇవ్వవచ్చు. | |
| (i) | 'సంపాదకీయాలు సమకాలీన అంశాలను ప్రతిబింబిస్తాయి'- ఈ విషయాన్ని సమర్థించండి. | |
| జవాబు | సంపాదకీయం అనగా సమకాలీన సంఘటనల్లో ఏదైనా ఒక ముఖ్యమైన విషయాన్ని తీసుకొని తమ వ్యాఖ్యానాలతో ముందు, వెనుకలను పరామర్శిస్తూ పత్రికల్లో రాయబడే రచన.<br>ఒక సంఘటన ఎలా జరిగింది? జరగడానికి దారి తీసిన పరిస్థితులు,ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఇలా అనేక కోణాల్లో లోతుగా పరిశీలించి, ఆ వార్తకు సంబంధించిన పూర్తి వివరాలను సంపాదకీయాలు ప్రజలకు అందిస్తాయి. దీని ద్వారా ఆ కాలానికి సంబంధించిన సామాజిక పరిస్థితులు అవగతం అవుతాయి. సంపాదకీయాలు కొన్నిసార్లు సామాజిక అంశాలతో పాటు రాజకీయ, ఆర్థిక స్థితిగతులను కూడా చిత్రీకరిస్తాయి. తద్వారా చారిత్రక ఆధారాలుగా కూడా మనకు ఉపయోగపడతాయి. అందువల్ల పత్రికల్లో రాసే సంపాదకీయాలు సమకాలీన సామాజిక అంశాలను ప్రతిబింబిస్తాయనడంలో ఎటువంటి సందేహము లేదు. కాబట్టి సంపాదకీయాలు పత్రికలకు హృదయం లాంటివే కాకుండా ప్రజా హృదయాలకు దర్పణాలు కావాలి. | |
| (ii) | గోలకొండ పట్టణ విశిష్టత ను తెలపండి. | |
| జవాబు | పట్టణం అంటే గోల్కొండ పట్టణమే అనే ప్రఖ్యాతి పొందింది. అందుకు కారణము గోల్కొండ యొక్క అందచందాలు మరియు విశిష్టత. గోలకొండ దుర్గంలో మూడు కోటలు ఉండేవి. ఈ దుర్గం ఏడు మైళ్ళ కైవారం తో ఉండేది. గోలకొండ పట్టణ నిర్మాణ పథక కర్త ఆజంఖాన్. పట్టణాన్ని మొహల్లాలుగా విభజించారు. వీధులు విశాలంగా ఉంటాయి. భాగ్యవంతులు, సర్దారుల మేడలు కోట లోపల ఉంటాయి. పట్టణానికి ఆ భవనాలన్నీ అలంకారాలుగా ఉంటాయి. నగీనా బాగ్ ఒక అందాల కుప్ప అయిన ఉద్యానవనం .షాహి | |

| | | |
|---|---|---|
| | మహలులు అనే రాజ హర్మ్యాలు చాలా అందమైనవి.దిల్ కుషా భవన సౌందర్యం వర్ణనాతీతం. ఉద్యానవన నిర్మాణాలు గోల్కొండ పట్టణ అందాన్ని పెంచాయి .మిద్దెల మీద తోటలు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. ఈ ఉద్యానవనాలకు నీరు సరఫరా చేసే విధానం,అందులోని కాలువలు,జలాశయాలు,కేళాకూళులు, జలపాతాలు చూసి ఆశ్చర్యపడిన వారు ఉండరు. దొడ్డ బాల్సోవా వృక్షం పట్టణ సౌందర్యాన్ని పెంచింది .గోలకొండ వజ్రాలకు పుట్టినిల్లు. అక్కడ వ్యాపారులు మహా ధనవంతులు. దేశ విదేశాలతో ఎగుమతి, దిగుమతి వాణిజ్యం చేసేవారు. పట్టణంలో దొరకని వస్తువు ఉండేది కాదు.వజ్రాల వ్యాపారం, ఓడల వ్యాపారం జోరుగా సాగేది. రాజులు, కవులను పండితులను పోషించేవారు. కవులను ఘనంగా సన్మానించేవారు. | |
| | | |
| | | |
| 17 | కింది పద్యములలో ఏదేని ఒక దానికి అన్వయక్రమముతో ప్రతిపదార్థము రాయండి.<br>అన్వయం: 1మార్కు<br>సంధి విచ్ఛేదం: 1 మార్కు<br>అర్థాలు: 4 మార్కులు | 1 X 6 = 6 |
| (i) | ప్రతిపదార్థం | |
| జవాబు | సురభిమల్లా = ఓ సురభి మల్లభూపాలుడా! | |
| | నీతి వాచస్పతీ = నీతి శాస్త్రంలో దేవతల గురువైన బృహస్పతి వంటివాడా! | |
| | ఔదలన్ = శిరస్సునందు | |
| | గురుపాద = గురువు పాదాలకు | |
| | ఆనతి = నమస్కరించడమూ | |
| | కేలన్ = చేతియందు | |

| | | |
|---|---|---|
| | ఈగి = దానగుణమునూ | |
| | చెవులందుస్ = చెవులయందు | |
| | విన్కి = శాస్త్రములను వినటమూ | |
| | వక్త్రంబునస్ = ముఖమునందు | |
| | స్థిర = స్థిరమైన | |
| | సత్య + ఉక్తి = సత్యమైన వాక్కునూ | |
| | భుజంబులస్ = భుజములందు | |
| | విజయముస్ = విజయమునూ | |
| | చిత్తంబునస్ = మనస్సునందు | |
| | సత్ = మంచి | |
| | మనోహర = ఆకట్టుకునే | |
| | సౌజన్యము = మంచితనమూ | |
| | కల్గినస్ = కలిగి ఉన్నట్లయితే | |
| | బుధుండు = పండితుడు | |
| | సిరి = సంపదలు | |
| | లేక +ఐనస్ = లేకపోయినా | |
| | విభూషితుండు +ఎ= అలంకరింపబడిన వాడే | |
| | అయి = అయి | |
| | భాసిల్లుస్ = ప్రకాశిస్తాడు. | |
| | | |
| ( ii ) | భార్గవా = భృగు వంశంలో పుట్టిన ఓ శుక్రాచార్యా! | |
| జవాబు | కారే రాజులు = పూర్వము నందు రాజులు లేరా? | |
| | రాజ్యముల్ = రాజ్యములు | |
| | కలుగవే = లేవా? | |
| | గర్వ+ఉన్నతిస్ = అధికమైన గర్వాన్ని | |
| | పొందరే = పొందలేదా? | |
| | వారు = అటువంటి రాజులు | |
| | ఏరీ = ఎక్కడ ఉన్నారు? | |

| | | |
|---|---|---|
| | సిరిస్ = వారు సంపాదించిన సంపదలను | |
| | మూట+కట్టుకొని = మూటగా కట్టుకొని | |
| | పోవం జాలిరే = వెళ్ళ గలిగారా? | |
| | భూమి పైన్ = ఈ లోకంలో | |
| | పేరు + ఐనన్ = వారి పేరైనా | |
| | కలదే = ఉన్నదా? | |
| | శిబి ప్రముఖులున్ = శిబి చక్రవర్తి వంటి గొప్ప దాతలైన రాజులనూ | |
| | యశః కాములై = కీర్తిని కోరుకున్న వారై | |
| | ప్రీతిన్ = సంతోషంతో | |
| | కోర్కులు = యాచకుల కోరికలు | |
| | ఈరే = ఇచ్చి యుండలేదా? | |
| | ఈ+ కాలమున్ = ఈ నాటికినీ | |
| | వారలన్ = ఆ శిబి చక్రవర్తి వంటి దాతలను | |
| | మరచిరే = మరచిపోయారా? | |
| | | |
| | | |
| 18 | కింది ప్రశ్నలలో ఏవేని రెండింటికి విపులముగా సమాధానములు రాయండి (నాలుగు ప్రశ్నలు ఇవ్వబడ్డాయి. రెండు ప్రశ్నలకు జవాబులు రాయాలి. ) నాలుగు ముఖ్యమైన 4 అంశాలు ఉంటే పూర్తి మార్కులు ఇవ్వవచ్చు.<br>విషయ వివరణ -3 మార్కులు<br>భాష, శైలి -1/2 మార్కు<br>అక్షర దోషాలు-1/2 మార్కు | 2 X 4 = 8 |
| ( I ) | రామ రావణ యుద్ధాన్ని వివరించండి. | |
| జవాబు | హనుమంతుని భుజాలపై కూర్చుని రాముడు రావణునితో యుద్ధం చేశాడు.రాముని పరాక్రమం ముందు రావణుని ధనుస్సు, కిరీటం దాసోహమయ్యాయి. రాముడు రావణుని పై దయ తలచి నీవు యుద్ధంలో అలసిపోయావు విశ్రాంతి తీసుకుని రేపు రా. నా బలం తెలుస్తుంది అన్నాడు. మరునాడు రాముడు కుంభకర్ణుని ఐంద్రాస్త్రంతో సంహరించాడు. కుంభకర్ణుని | |

| | | |
|---|---|---|
| | మరణ వార్త విని రావణుడు విచారించాడు. లక్ష్మణుడు అతికాయుడిని బ్రహ్మాస్త్రంతో ,ఇంద్రజిత్తుని ఐంద్రాస్త్రంతో నేలరాల్చాడు.<br>రామ రావణుని యుద్ధం: రావణుడు విజృంభించాడు .వానరులు పారిపోతున్నారు. రామ లక్ష్మణులతో భయంకర యుద్ధం చేస్తున్నాడు. రావణుడు విభీషణుని బల్లెంతో చంపబోగా అది గమనించిన లక్ష్మణుడు బాణ వర్షం కురిపించాడు. వెంటనే రావణుడు లక్ష్మణుని పై శక్తి అనే ఆయుధాన్ని ప్రయోగించాడు. శ్రీరాముడు శక్తిని వేడుకోగా అది తన ప్రాణ శక్తిని కోల్పోయింది.శక్తి లక్ష్మణుని తాకింది. అతడు నేలపై పడ్డాడు. రాముడు ఆ శక్తిని లాగి విరిచి వేశాడు. రాముడు విజృంభించాడు. దానితో రావణుడు వెను తిరిగాడు. పడిపోయిన లక్ష్మణుని చూసి రాముడు విలవిలలాడాడు. సుషేణుని సూచన ప్రకారంగా ఒక హనుమ ఔషధులు తెచ్చాడు.ఓషధీ ప్రభావంతో లక్ష్మణుడు లేచాడు. ఇంద్రుడు మాతలితో పాటు తన దివ్య రథాన్ని రాముని కోసం పంపాడు. దానితో రావణుని రథసారథి రథాన్ని పక్కకు మరలించాడు. రావణుడు తన రథసారథిని మందలించాడు. తిరిగి రథం రాముని ముందు నిలిచింది. అగస్త్యుడు దేవతలతో అక్కడకు వచ్చి రామునికి ఆదిత్య హృదయం ఉపదేశించడం జరిగింది. రాముని బాణానికి రావణుని తలలు నేల రాలి తిరిగి మొలుస్తున్నాయి. రావణుని బ్రహ్మాస్త్రాన్ని వేయమని మాతలి రామునికి చెప్పాడు. రాముని బ్రహ్మాస్త్రంతో రావణ సంహారం జరిగింది. | |
| ( ii ) | త్రిజట స్వప్న వృత్తాంతమును విశదపరచండి. | |
| జవాబు | త్రిజట విభీషణుని కుమార్తె. లంకలో ఈమె సీత కావలిగా అశోక వనంలో ఉండేది. త్రిజటకు నిద్రలో ఒక కల వచ్చింది. ఆ కలలో వేయి హంసలతో కూడిన పల్లకి మీద రామలక్ష్మణులు కనబడ్డారు. సముద్రం మధ్యలో తెల్లని పర్వతం మీద సీత కూర్చున్నది. రావణుడు నూనె పోసిన శరీరంతో నేల మీద పడి ఉన్నాడు. ఒక నల్లని స్త్రీ శరీరమంతా బురద పూసుకొని, ఎర్రని వస్త్రాలు కట్టి రావణుని మెడకు తాడు కట్టి దక్షిణం వైపుగా ఈడ్చుకు వెడుతోంది. పంది మీద రావణుడు, మొసలి పై ఇంద్రజిత్తు, ఒంటె మీద కుంభకర్ణుడు దక్షిణ దిక్కుకు వెళుతున్నారు. లంకా నగరం చిన్నాభిన్నం | |

| | | |
|---|---|---|
| | అయింది. ఈ విధంగా త్రిజటకు కల వచ్చింది. కలలో విమానం కనబడడం వల్ల, సీత కోరిక సిద్ధిస్తుందని,రావణుడి వినాశనం తప్పదని, శ్రీరాముడికి విజయం కలుగుతుందని, త్రిజట రాక్షస స్త్రీలకు చెప్పింది.త్రిజట రాక్షస స్త్రీలలో ఉత్తమురాలు.యుద్ధరంగంలో పడి ఉన్న రామలక్ష్మణులు సజీవులని, ఈమె సీతకు ధైర్యం చెప్పింది. | |
| ( iii ) | వాలి సుగ్రీవుల విరోధం గురించి రాయండి. | |
| జవాబు | వాలి సుగ్రీవుల వానరులు. వీరు అన్నదమ్ములు. అందులో వాలి పెద్దవాడు. గొప్ప బలశాలి. తండ్రి తరువాత వాలి కిష్కింధకు రాజయ్యాడు. మాయావి అనే రాక్షసుడు వాలిని యుద్ధానికి పిలిచాడు. వాలి సుగ్రీవులు మాయావి వెంట పడ్డారు. మాయావి గుహలో ప్రవేశించాడు. వాలి సుగ్రీవుని గుహ ద్వారం వద్ద ఉండమని చెప్పి ,తాను గుహలోకి వెళ్లి మాయావి తో యుద్ధం చేశాడు.<br>సంవత్సరం తర్వాత గుహలోంచి రక్తం బయటకు వచ్చింది. మాయావి అరుపులు వినిపించాయి. దానితో వాలి చనిపోయాడని భావించి, సుగ్రీవుడు బిలద్వారం మూసి, కిష్కింధకు వచ్చాడు. మంత్రులు సుగ్రీవుడిని రాజును చేశారు. తర్వాత వాలి వచ్చి, సుగ్రీవుడిపై కోపించి, సుగ్రీవుడిని తరిమి అతని భార్యను అపహరించాడు. అప్పటినుంచి వాలి భయంతో ఋష్యమూక పర్వతంపై నివసింపసాగాడు. | |
| (iv) | రామాయణం ఎందుకు చదవాలి? | |
| జవాబు | రామాయణం మానవ జీవితాన్ని సంస్కరించగల మహాకావ్యం. ఇందులోని కథ మానవ హృదయాల నుండి ఎప్పటికీ చెరిగిపోనిది. రామాయణంలో అన్నదమ్ముల అనుబంధం,భార్యాభర్తలసంబంధం,గురుభక్తి,శిష్యానురక్తి, స్నేహఫలం, ధర్మబలం,వినయంతో ఎదగడం,జీవ కారుణ్య భావన, ప్రకృతి లాలన మొదలైన జీవిత పార్శ్వాలెన్నో ఉన్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే రామాయణాన్ని చదవడమంటే జీవితాన్ని చదవడమే.రామాయణం ఒక పారాయణ గ్రంథం కాదు. ఒక ఆచరణ గ్రంథం. ఉత్తమ ధర్మాలను ఆచరిస్తే మనిషి మనీషిగా ఎలా ఎదగగలడో రామాయణం నేర్పుతుంది. చిన్న చిన్న పాత్రల ద్వారా సమున్నత సందేశాన్ని | |

| | | |
|---|---|---|
| | అందిస్తుంది. వాల్మీకి "రామో విగ్రహవాన్ ధర్మః సత్య ధర్మ పరాక్రమః "అనే మహితోక్తిని మారీచుని నోటి నుండి పలికించాడు.రాముని వంటి ఆదర్శమూర్తి,రామాయణం వంటి ఆదర్శ కావ్యం "నభూతో న భవిష్యతి"! మనిషి ఉన్నంతకాలం రామాయణం ఉంటుంది. సమున్నత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ముందు తరాల వారికి స్ఫూర్తి కోసం రచించబడింది. కాబట్టి అందరూ రామాయణాన్ని తప్పకుండా చదవాలి. | |
| | | |
| | | |
| | | |